



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 189 | ది. 1-10-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 189 | Date : 1-10-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |



# పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

22 సెప్టెంబర్ 2025 నుండి అమల్లోకి వచ్చిన తగ్గించిన GST రేట్లు

రోజువారీ ఉపయోగించే అనేక వస్తువులపై **0% లేదా 5% GST** ఇప్పుడు ప్రధానంగా 2 పన్ను స్లాబ్ లు మాత్రమే

## సూపర్ GST సూపర్ సేవింగ్స్

ప్రతి కుటుంబానికి ₹15,000 వరకు ఆదా!

వ్యాపారులకు అమ్మకాల పెరుగుదల!

సులభతరమైన GST స్లాబ్ పద్ధతి

పన్ను తగ్గింపుతో సంక్షేమం... ప్రజల ఆర్థికాభివృద్ధికి సోపానం...

## 99% వస్తువులు మరియు సేవలు పన్ను రహితం... (లేదా) కేవలం 5% లేదా 18% GST మాత్రమే..



**కిరాణా సామాగ్రి**
గతంలో 18/12/5% | ఇప్పుడు NIL/5%
13% వరకు ఆదా



**రోజువారీ నిత్యావసరాలు**
గతంలో 18/12% | ఇప్పుడు 5%
13% వరకు ఆదా



**ఆరోగ్యం & జీవిత బీమా**
గతంలో 18% | ఇప్పుడు NIL
18% వరకు ఆదా




**దుస్తులు & పాదరక్షలు**
గతంలో 12% | ఇప్పుడు 5%
7% వరకు ఆదా



**మందులు**
గతంలో 12% | ఇప్పుడు NIL/5%
7-12% వరకు ఆదా



**స్టేషనరీ**
గతంలో 12/5% | ఇప్పుడు NIL/5%
7% వరకు ఆదా



### వీటిపై కూడా GST రేట్ తగ్గింపు

ట్రాక్టర్లు (1800 సిసి వరకు)



సేవింగ్స్ దాదాపు ₹ 40,000

చిన్న కార్లు (1500 సిసి వరకు)



సేవింగ్స్ దాదాపు ₹ 70,000

సైకిళ్లు/స్కూటర్లు (350 సిసి వరకు)



సేవింగ్స్ దాదాపు ₹ 8,000

టెలివిజన్లు



సేవింగ్స్ : దాదాపు ₹ 3,500

ఎయిర్ కండిషనర్లు



సేవింగ్స్ : దాదాపు ₹ 2,800

**GST బెటర్ & సింపుల్!**

జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్క నెలలో మీరు ఎంత ఆదా చేస్తున్నారో ఈ QR కోడ్ ద్వారా తెలుసుకోండి.

**డబుల్ ఇంజిన్ సర్కార్ - ఏపీలో డబుల్ బెనిఫిట్స్ - సూపర్ 6 & జీఎస్టీ 2.0**






# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 189 | ది. 1-10-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 189 | Date : 1-10-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# భారత్ లో పెట్టుబడులకు అత్యుత్తమ రాష్ట్రం ఏపీ

- పెట్టుబడులను ఆకర్షించడంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది
- వివిధ రంగాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు
- విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలు రావాలి
- సీఐఐ పార్టనర్‌షిప్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




**ఢిల్లీ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయ-బారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పని చేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం." అని సీఎం చెప్పారు.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా విధానం..** "2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోంది. పనిచేసే యువత భారత్ కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే...అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ సులభతర వాణిజ్య విధానం అమలు చేయటంలో అగ్రస్థానంలో ఉంది. పోటీ ప్రపంచంలో పెట్టుబడులు ఆకర్షిస్తూ ఉండాలి. సంస్కరణలు ఆలస్యంగా ప్రారంభించినా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నాం. ప్రస్తుతం జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా మరింత సులభంగా వాణిజ్యం జరుగుతుంది. కోవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం. యూపీఐ పేమెంట్ విధానాన్ని సింగపూర్, ఫ్రాన్స్ లాంటి దేశాలకూ పరిచయం చేశాం. ఏపీ సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది." అని ముఖ్యమంత్రి వివరించారు.

**తీర ప్రాంతం మాకున్న బలం..** "తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ది కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఏపీలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీని సందర్శించిన తర్వాతే ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కృష్ణా-గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి." అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

# విద్యార్థులను భావి భారత పౌరులుగా చేయటంలో టీచర్స్ పాత్ర కీలకం

- ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా చదివేది పేద పిల్లలే
- మెగా డీఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ సొంతం
- సింప్లీ సిటింగ్... మంత్లీ టేకింగ్ లా ఉపాధ్యాయులు ఉండకూడదు
- ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక తరం భవితవ్యాన్ని మార్చగలడు
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్ధ సారధి







**విజయవాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు. మంగళవారం నగరంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాలులో ఎస్ &ఎస్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ-2025 సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్ధసారధి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డీఎస్సీ అంటే అందని ద్రాక్ష పండులా ఉండేదని దానిని అందేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో 16 వేల టీచర్ పోస్టులను సకాలంలో పారదర్శకంగా భర్తీ చేశారన్నారు. ఇందులో ఎక్కువగా ఎంపికైన వారు పేద కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని నేను భావిస్తున్నానన్నారు. డీఎస్సీ లో ఉద్యోగం సాధించిన వారు ఎంతో బాధ్యతాయుతంగా ప్రభుత్వ స్కూల్స్ కు వచ్చే పేద విద్యార్థుల పిల్లలకు గుర్తుండే విధంగా విద్యా బుద్దులు నేర్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.. స్కూల్లో పాఠాలు నేర్పించడం ఎంతో కష్ట సాధ్యమైన విషయం అని పాఠాలు చెప్పే వ్యక్తి కంటే విద్యార్థుల బ్రెయిన్స్ పది రెట్లు ఎక్కువగా పనిచేస్తామని తెలిపారు. అలాంటి పిల్లలను సక్రమమైన దారిలో పెట్టి విద్యాబుద్దులు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 కు ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్ లాగా ఉండేలాగా విద్యార్థులను టీచర్ లు సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఒకప్పుడు టీచర్ లు అంటే ఒక విధమైన భయం, గౌరవం ఉండేదని నేడు టీచర్ లు అంటే పరిస్థితి ఎలా ఉందో మనందరం చూస్తూనే ఉన్నామన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న గౌరవం విద్యార్థుల్లో కొంత తగ్గిందని, ఇది సమాజానికి ఆరోగ్యకరం కాదన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని తెలిపారు. ఎప్పుడైతే ఉపాధ్యాయులు తమ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా, సేవగా భావించి అంకితభావంతో పనిచేస్తారో అప్పుడే విద్యార్థులు వారిని ఎంతో గౌరవిస్తారన్నారు. అలా కాకుండా సింప్లీ సిటింగ్ అండ్ మంత్లీ టేకింగ్ లా ఉంటే వారికి సమాజంలో అంత గౌరవం ఉండదని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం పేదవర్గాల పిల్లలే చదువుకుంటున్నారని అన్నారు. ఆ పిల్లల భవిష్యత్తు వారి తల్లితండ్రులను కూడా తెలియదని వారికి తెలిసిందల్లా మా పిల్లవాడు బాగా చదువుకుని పట్టణంలో మంచి ఉద్యోగం చేసుకోవాలని ఆశిస్తారన్నారు. ఒకప్పుడు తమ పిల్లలు ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని తల్లిదండ్రులు కోరుకునేవారని, ఇప్పుడు ఐఏఎస్, ఐపిఎస్ కావాలని కోరుకుంటున్నారన్నారు. స్కూల్ దశలోనే విద్యార్థులకు మంచి పునాది వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని అందుకు నిదర్శనం మంత్రి నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు ఎన్నుకోవడమే అని తెలుసుకోవాలన్నారు. సూపర్ 6 లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ పై మొదటి సంతకం పెట్టారన్నారు. మెగా డీఎస్సీ పూర్తి కాకుండా ఋషులు యజ్ఞాలు చేస్తుంటే రాక్షసులు ఆ యజ్ఞాలను పాడుచేసే విధంగా డీఎస్సీ పూర్తి కాకుండా ఉండడానికి ఎన్నో కేసులు వేశారన్నారు. అయినా మంత్రి నారా లోకేష్ అనుకున్న విధంగా మెగా డీఎస్సీ ని పూర్తి చేయడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతీ పిల్లవాడు చదువుకోవాలని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం అందించారన్నారు. గతంలో ఇంటికి ఒకరికి ఇస్తే నేడు ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మంది పిల్లలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో చదువుకుంటున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు పెట్టుబడిదారులకు రాష్ట్రంలో అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అమరావతి నగరాన్ని అమెరికాలో సిలికాన్ వ్యాలీ లాగా క్వాంటం వ్యాలీ లా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుని విద్యార్థులకు పాఠాలు నేర్పించటంలో సఫలీకఈతం కావాలని కోరారు. మెగా డీఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు సాధించడంలో ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ కృషి అనితర సాధ్యం అన్నారు. లాభా పేక్ష లేకుండా ఈ సంస్థను నిర్వహించడం చాలా గొప్పవిషయం అని మంత్రి కొలుసు పార్ధసారధి తెలియజేసారు. ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డీఎస్సీ లో 50 శాతం కంటే పైన ఉద్యోగాలు సాధించడం మా సంస్థ పురోభివృద్ధికి నిదర్శనం అన్నారు. అంతే కాకుండా మా సంస్థ నుంచి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మా సంస్థకు గర్వకారణం అని తెలిపారు. ఎన్నో రాష్ట్రస్థాయి ర్యాంకు లను స్వంతం చేసుకుని మా సంస్థ గౌరవాన్ని ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కాపాడారన్నారు. మెగా డీఎస్సీలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు పొందిన శ్రీకాకుళం జిల్లా కు చెందిన శేషాద్రి నాయుడు, విత్తనాల వంశీ కృష్ణ లకు రూ. 50,000 చెక్ లను మంత్రి పార్ధసారధి అందించారు. అదేవిధంగా ఎస్ & ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి కుటుంబాన్ని మంత్రి పార్ధసారధి సత్కరించారు. కార్యక్రమంలో లో మాజీ శాసనమండలి సభ్యులు కె. లక్ష్మణ రావు, కే. శ్రీనివాస్, ఐపీఎస్, సైకాలజిస్ట్ నాగేశ్వరరావు, అంగలూరు డైట్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఎన్వీజీ ఆంజనేయులు, మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిని ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి

- ఏపీకి పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి
- వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ఆ నిధులే కీలకం
- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వినతి



**ఢిల్లీ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూ-ర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

# అప్పుడు ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనే గ్రూప్-1 నియామకాలు

- పదేళ్లలో నిరుద్యోగుల కలలు కలలుగానే మిగిలాయి
- నేడు ప్రజా పాలనలో నిజమవుతున్నాయి
- స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖకు వన్నెతేవాలి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న కలలు గడచిన పది సంవత్సరాలలో కలలుగానే మిగిలాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం వారి కలలను నిజం చేస్తోందని అన్నారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ -1 నియామకాల్లో ఎంపికై స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్‌లుగా నియమితులైన పలువురు అభ్యర్థులు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు. ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని, ఈ కీలక సమయంలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2011 లో గ్రూప్ -1 కు నోటిఫికేషన్ జారీ చేయగా, 2018 లో భర్తీ ప్రక్రియ పూర్తయిందని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేస్తే మీరేంది భర్తీ చేసేది, తెలంగాణ సాధించుకున్నతర్వాత స్వరాష్ట్రంలో మా ఉద్యోగాలను మేమే భర్తీ చేసుకుంటామని నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తని ఆ పార్టీ నాయకులు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమన్నారు. ఉద్యోగాలు ఇవ్వాలన్నా , పేదలకు అండగా ఉండాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేసి ప్రజాప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలోనూ గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి నియామకాలు జరిపిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో క్రమం తప్పకుండా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1 నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసేవారని ఏ ఉద్యోగిని అడిగినా ఫలాన సంవత్సరంలో నియమితులయ్యామని చెప్పేవారు. కానీ దురదృష్టవశాత్తూ గడచిన పదేళ్లలో ఒక్క గ్రూప్-1 ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించిన టిజిపిఎస్సీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఈ దశలో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం టిజిపిఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసి గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లు జారీ చేయడమేకాకుండా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తోందని అన్నారు. ఏడాదిన్నరలోనే దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది చూసి ఓర్వలేని కొంతమంది ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖను ఒక ఆదాయ వనరుగానే చూసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజల సమయాన్ని ఆదా చేసేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని కార్పొరేట్‌కు ధీటుగా అత్యంత ఆధునిక వసతులతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు ఆకాంక్షలకు అనుగుణంగా నిజాయితీతో నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వ పేరు ప్రతిష్ఠలను పెంచాలని ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన జిల్లా రిజిస్ట్రార్‌లకు మంత్రి సూచించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల

- మొత్తం ఓటర్లు 3,99,000
- ముఖ్య ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి




**హైదరాబాద్,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** రాబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా విడుదలైంది. ఈ జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,000గా ఉందని ముఖ్య ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి మంగళవారం ప్రకటించారు.జూలై 1, 2025ను అర్హత తేదీగా తీసుకుని సవరించిన జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. లింగ నిష్పత్తి ప్రతి వెయ్యి పురుషులకు 924 మహిళలుగా ఉంది. ఈ జాబితాలో 6,106 మంది యువ ఓటర్లు (18%-%19 సంవత్సరాలు), 2,613 మంది వృద్ధులు (80 ఏళ్లు పైబడిన వారు), అలాగే 1,891 మంది వికలాంగులు ఉన్నారు. వీరిలో 519 మంది చూపు కోల్పోయిన వారు, 667 మంది కదలికల లోపం ఉన్న వారు, 311 మంది వినికిడి/మాట లోపం కలిగిన వారు, మిగతా 722 మంది ఇతర కేటగిరీలకు చెందినవారు. విదేశీ ఓటర్లు 95 మంది ఉన్నారు. సెప్టెంబర్ 2న విడుదలైన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉన్నారు. నిరంతర సవరణల తరువాత 6,976 మంది కొత్తగా చేర్చబడ్డారు, 663 మంది తొలగించబడ్డారు. దీంతో మొత్తం సంఖ్య 3,98,982కి చేరింది. సేవా ఓటర్లను కలుపుకుని తుది సంఖ్య 3,99,000గా నమోదైంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక నిర్వహణకు 139 కేంద్రాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# దశలవారీగా తీర ప్రాంతాల అభివృద్ధి.

**మచిలీపట్నం సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బందరుకోట, గిలకలదిండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి కొల్లు రవీంద్రగిలకలదిండి, బందరుకోట వంటి తీర ప్రాంతాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం మంత్రి 21వ డివిజన్, బందరుకోటలో శ్రీ కోదండ రామస్వామి, హనుమాన్ టెంపుల్ సమీపంలో రూ.30 కోట్ల విలువైన మూడు సీసీ రోడ్ల పనులు, అదేవిధంగా 20వ డివిజన్, గిలకలదిండిలో రూ.10 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బందరుకోటలో దాదాపు రూ.30 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. శ్రీ కోదండ రామస్వామి, హనుమాన్ టెంపుల్ కు వెళ్లే దారికి సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని, దీని ద్వారా వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండటంతో పాటు ఆ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తి కానున్న నేపథ్యంలో నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, రహదారుల విస్తరణకు



కార్యాచరణ రూపొందించామన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు గిలకలదిండిలో 2014%-%19 కాలంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించామని, అయితే సంబంధిత పనులు మొత్తం పూర్తయినప్పటికీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యంతో వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉండిపోయిందన్నారు. గత నెలలో వాటర్ ట్యాంక్ కు దాదాపు రూ.20 లక్షలు వెచ్చించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు పుష్కలంగా నీటిని అందిస్తున్నామన్నారు. అయితే ట్యాంకుకు రక్షణ ఉండాలనే ఉద్దేశంతో దాదాపు రూ. పది లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, త్వరలో అది పూర్తి చేసి దానిని పరిరక్షించేందుకు నైట్ వాచ్మెన్ ను ఏర్పాటు చేసి నీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పుష్కలంగా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే రీతిలో బందరు కోటలో కూడా మరో ట్యాంకును నిర్మించేందుకు కార్యచరణ రూపొందించినట్లు మంత్రి తెలిపారు. తీర ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమాలలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ మెంబర్ లంకె నారాయణ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, బందరుకోట, గిలకలదిండి ఇన్చార్జిలు బచ్చు అనీల్, రమేష్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ లోగిసెట్టి వెంకట స్వామి, మాజీ కౌన్సిలర్ బత్తిన దాసు, గుమ్మడి విద్యాసాగర్, తలారి సోమశేఖర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బురద రోడ్లు లేకుండా చేయడమే ప్రభుత్వ ధ్యేయం.

### సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని.



**కలిదిండి సెప్టెంబర్ 30 (వార్తా ప్రభ)** కలిదిండి మండలంలోని సంతోషపరం,భాస్కరరావుపేట, మూలలంక గ్రామాలలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో నిర్మించిన రోడ్లను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి, గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి,అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు,చిట్టూరి రవీంద్ర, నల్లగోపుల చలపతి,ముద్దం భోగేశ్వరరావు, బండి తులసి రావు,మంతెన సుబ్బరాజు ఆయా గ్రామాల సర్పంచులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బందరుకోటలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**మచిలీపట్నం సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బందరుకోట తీర ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించి క్రమంగా అమలు చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని మంత్రి అన్నారు. 21వ డివిజన్లోని శ్రీ కోదండరామస్వామి, హనుమాన్ ఆలయం సమీపంలో రూ.30 కోట్ల వ్యయంతో మూడు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ ఆలయానికి వెళ్లే దారులు సక్రమంగా రూపుదిద్దుకోవడం వల్ల భక్తులకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. భక్తులు ఆలయ దర్శనార్థం రాకపోకలు సౌకర్యంగా సాగేందుకు, వర్షాకాలంలో సమస్యలు తలెత్తకుండా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.మచిలీపట్నం పోర్టు నిర్మాణం త్వరలో పూర్తికానున్న దశలో ఉందని మంత్రి తెలిపారు. పోర్టు పూర్తయ్యే సరికి తీర ప్రాంతంలో రవాణా, వాణిజ్య రంగాలలో భారీ మార్పులు చోటుచేసుకుంటాయని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో స్థానికంగా మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం చేయడం కోసం డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, రహదారి విస్తరణ, వీధి లైటింగ్ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని వివరించారు.తీర ప్రాంత ప్రజల సౌకర్యార్థం, మచిలీపట్నం పట్టణం అభివృద్ధి దిశగా మరిన్ని పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. బందరుకోట ప్రాంతంలో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు అనేక రకాలుగా మేలు చేస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 21వ డివిజన్ ఇంచార్జి బచ్చుల అనీల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అసలు తుమ్మ చెట్లు కూడా తీయలేదని విమర్శించారు. మచిలీపట్నం అభివృద్ధి



ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్రల కృషి ద్వారానే సాధ్యమవుతుందని, తప్పుడు ప్రచారాలు నమ్మే స్థాయిలో ఇప్పుడు బందరు ప్రజలు లేరని స్పష్టం చేశారు.మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఇలియాస్ పాష, ప్రస్తుత టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మొటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ, బందరుకోటలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు అత్యంత అవసరమైనవని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇవి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ,మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఇలియాస్ పాష, ప్రస్తుత టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిసెట్టి వెంకట స్వామి, మాజీ మున్సిపల్ ఛైర్మన్

## హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం

### తుప్పు పట్టిన కమ్మి... ప్రభుత్వ ఖజానాకు గండి





**చంద్రగిరి సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజమయ్యేందుకు ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇంటి స్థలాలు ఇచ్చి ఆ స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు సైతం సిమెంటు, కమ్మి తదితర సామాగ్రి అందిస్తుంది. అయితే ఈ సామాగ్రి మొత్తం మండల కేంద్రమైన హౌసింగ్ అధికారులు పర్యవేక్షణలో ఉంటూ లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది .ఈ సామాగ్రిని పెట్టుకునేందుకు ప్రభుత్వ గోడౌన్ సైతం ఇవ్వడం జరిగింది . కానీ హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం వలన ఇంటి పిల్లర్లు మోడలింగ్ వాడే కమ్మి బయట రోడ్లపై ఉంచడం వలన అది ఎండకి ,వానకి తడుస్తూ తుప్పు పట్టి పోయింది. చంద్రగిరి మండలంలోని హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం వలన గత రెండు సంవత్సరాలుగా ఎక్కడ వేసిన కమ్మి అక్కడే తుప్పు పడుతూ పాడైపోతుంది. దీనిపై పలుమార్లు సంబంధిత హౌసింగ్ అధికారులకు తెలియజేసిన పట్టించుకోకపోవడంపై వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతోంది. ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న పథకాలకు ఇలా ప్రభుత్వ అధికారులు తూట్లు పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రభుత్వ సొమ్మును ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వలన వృధాగా పోతున్నది. ఇకనైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాడైపోతున్న కమ్మిని భద్రపరిచి, తుప్పి పట్టి పాడైపోయిన కమ్మికి అధికారుల వద్దనే డబ్బులు జమ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర ప్రజలంతా అమ్మవారి ఆశీషులతో సుఖ సంతోషాలతో ఉండాలి.

- రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారది
- దసరా ఉత్సవాల సందర్భంగా నూజివీడు పట్టణంలో ఆర్, ఆర్, పేటలో కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి



**నూజివీడు:సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా ఉత్సవాలు సందర్భంగా నుజువీడు పట్టనంలో ఆర్, ఆర్, పేటలో వెంచివున్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న మంత్రివర్యులకు తొలుత వేదపండితులు మేళ తాళలతో వేద వాయిద్యాలతో ఘన స్వాగతం పలికిన పండితులు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఆశీర్వాసనం చేసిన పండితులు.అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ అమ్మవారిఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని,అమ్మవారి దయతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు.పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని మంత్రి పేర్కొన్నారు.అమ్మ వారి దయ రాష్ట్రం పై మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉండాలని తద్వారా మంచి పరిపాలన అందించాలన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజానీకం అంతా పాడి, పంటలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ దసరా శరన్నవరాత్రి నవరాత్రి ఉత్సవాలు కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్సి ఎచ్, దుర్గాప్రసాద్, వైస్ చైర్మన్ పి.సత్యనారాయణ, ప్రసాద్,బి, మాధవరావు,జగదీష్,పి, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఇచ్చిన అదికార పదవుల కన్నా..పార్టీ పదవుల్లో పని చేసిందే సంతృప్తి ...

### నేను నా కుటుంబం జీవితాంతం పార్టీ కోసం పని చేస్తాం : టిడిపి సీనియర్ నాయకులు రాష్ట యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి. నరసింహ యాదవ్




**తిరుపతి సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** గత కొన్ని దశాబ్దాలుగా టిడిపి పార్టీ కోసం పనిచేస్తూ పార్టీ ఇచ్చిన పదవులు కన్నా పార్టీ కోసం పనిచేసింది సంతృప్తినిచ్చిందని, 1982వ సంవత్సరంలో ఎన్టీ రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నానని, నేను నా కుటుంబం జీవితాంతం తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తానని టిడిపి సీనియర్ నాయకులు టిడిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగ్ యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ నేటితో పార్లమెంటు అధ్యక్ష పదవికి ఐదు సంవత్సరములు పూర్తయిందన సందర్భంగా నాకు సహకరించిన స్థానిక నాయకులకు అలాగే నాపై నమ్మకంతో నాకు పదవు లను అప్పజెప్పినా రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు . 1982 నుంచి పార్టీలో పని చేస్తూ వార్డ్ కార్యకర్త నుంచి అనేక పదవులలో ఉంటూ స్థానిక ప్రజలకు అందుబాటులో సేవచేస్తూ పార్టీ బలోపేతానిక నేను నా కుటుంబం పనిచేస్తున్నామని తెలిపారు . ఎన్టీఆర్ అభిమానిగా పార్టీ కోసం పనిచేశానని అలాగే ఒకే కుటుంబంలోని పెద్దన్న చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు . ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నాయకులతో కలిసి పనిచేశానని పార్టీ విజయానికి వైసీపీ నాయకుల అక్రమాలపై ప్రశ్నిస్తూ పార్టీ కోసం పనిచేస్తున్నారని అన్నారు. అలాగే పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు పదవులు ఇవ్వడం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేశారని రాజకీయం చేశారని ఐదేళ్లు రాజ్యసపాలన కొనసాగిందని ప్రభుత్వంతో చంద్రన్న పాలనలో రాష్ట్రం రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. దసరా వంటి పండగలు కోసం ప్రజలకు నిత్యవసర వస్తువులు మొదలుకొని అన్ని వస్తువుల పైన జిఎస్టి లో భారీగా తగ్గించిన కుటుంబ ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు.కరెంటు చార్జీలు ఇదివరకు ఉన్న చార్జీల కన్నా తగ్గిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నానని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు, ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వముకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ చైర్మన్ సదా శివం టి.ఎన్.టి.యు. సి నాయకులు కొట్టి హేమంత్ రాయల్., యశ్వంత్ రెడ్డి , రాజయ్య, రవి శంకర్ యాదవ్ మరియుపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా మంచికి ఆసరా




దసరా పండుగ వచ్చెను
ఆసరా మంచికి ఆయెను
సంబరాలే తెచ్చెను
అంబరాన్నే తాకెను
విజయోత్సవ శుభదినము
విజయ దశమి పర్వదినము
క్రమ్ముకున్న కష్టాల
మేఘాల పలాయనము
మంచికి స్థానమివ్వాలి
మదిని మలినం కడగాలి
బ్రతుకులో దశ తిరగాలి
విజయ దశమి రావాలి
అప్పుడే జీవితాల్లో
సామాన్యుల హృదయాల్లో
ఘన దసరా సంబరాలు
సుఖమయమే కుటుంబాలు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## శ్రీసిటీ పరిశ్రమలలో ఆయుధ పూజ వేడుకలు



Ayudha Pooja at Zen Linen's planr

**తిరుపతి :సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీసిటీలోని పలు పరిశ్రమలు మంగళవారం ఆయుధ పూజ వేడుకలను ఎంతో ఉత్సాహంతో, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నాయి. కంపెనీల ఉత్పత్తికి వినియోగించే పనిముట్లు, యంత్రాలు, వాహనాలను అలంకరించి పూజలు నిర్వహించారు. పరిశ్రమలను పువ్వులు, ముగ్గులతో కొత్త కాంతులీనేలా తీర్చిదిద్దారు. కార్మికులు భద్రత, శ్రేయస్సు ను కాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో ఆయుధపూజను నిర్వహించారు. ఆధ్యాత్మికత, సంస్కృతీ సంప్రదాయాలు, ఐక్యతను ప్రతిబింబించేలా శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ వేడుకలు చోటుచేసుకున్నాయి. కాగా మరికొన్ని పరిశ్రమలు బుధవారం ఆయుధపూజ నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

## తెలుగుదేశం పార్టీలో చేరిన పలసాని ఈశ్వర్ రెడ్డి

### సాదరంగా ఆహ్వానించిన దేవదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**చేజర్ల సెప్టెంబర్ 30 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని పెరుమాళ్ళ పాడు గ్రామానికి చెందిన పలసాని ఈశ్వర్ రెడ్డి మంగళవారం రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు సహకారంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది.తెలుగుదేశం పార్టీలోకి పలసాని ఈశ్వర్ రెడ్డిని మంత్రి సాధరంగా ఆహ్వానించడం జరిగినది.టిడిపి పార్టీలో చేరిన వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసానివ్వడం జరిగినది.అలాగే పలసాని ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.అలాగే ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధికి చేస్తున్నటువంటి నిరంతర కృషికి ఆయన పనితీరు నచ్చి పార్టీలో చేరడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది.

## మచిలీపట్నం ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలకు ఓపెన్ ఆక్షన్.

**మచిలీపట్నం సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం కృష్ణాజిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి ఉత్తర్వులు ప్రకారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ చట్టం ప్రకారం పలు కేసులలో స్వాధీనం కాబడిన వాహనాలను అక్టోబర్ 3 వ తేదీన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు వేలంపాట నిర్వహిస్తామని స్టేషన్ ఎస్ హెచ్ఓ పి. లక్ష్మణరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు రుసుము 1000 రూపాయలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. పాటల పాల్గొనేవారు ఆధార్ కార్డ్ పాన్ కార్డ్ జిరాక్స్ కాపీలను తీసుకురావాలని కోరారు.

## వరద బాధితులకు ఆహారం అందించిన జోగి రమేష్




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నంలో కృష్ణానది వరద ముంపు కు గురైన ఫెర్రీ పుష్కర కాలనీ వాసులకు వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్ మరియు మాజీ మంత్రి జోగి రమేష్ మంగళవారం మధ్యాహ్నం ఆహార సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా వరద ప్రభావిత ప్రాంతలో తిరిగి, భాదితులు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. స్వయంగా భోజనం వడ్డిచ్చారు. వైఎస్ఆర్సిపి తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## కబడ్డీ పోటీలు ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ఆంధ్రా పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని సేవ పక్వడ్ కార్యక్రమం లో భాగం గా కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సెక్రటరీ మారాసు కృష్ణమోహన్ టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. మొదటి ఆటలో కొండపల్లి నాగార్జున టీమ్ మరియు జూపూడి టీమ్ లు తలపడ్డాయి. హెూరా హెూరీగా జరిగిన ఆటోలో లో కిలేశపురం టీమ్ 47-26 తేడాతో విజయం సాధించింది. ఈ కార్యక్రమం లో కోచ్ సాయి రామ్, డాక్టర్ చక్రవర్తి, పోతన సత్యనారాయణ,రిఫరీ మాధవరావు, నక్క రమేష్,కృష్ణంరాజు, ఆటగాళ్లు పాల్గొన్నారు.

## కనులపండువగా అమ్మవారి ఊంజల్ సేవ...





**గుడ్లవల్లేరు:సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా నవరాత్రుల్ని పురస్కరించుకుని మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో అమ్మవారికి ఊంజల్ సేవను వేద మంత్రోచ్చరణ నడుమ కనుల పండువగా నిర్వహించారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు తండోపతండాలుగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# అగ్నిప్రమాద బాధితులకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ సాయం



**ఏలేశ్వరం సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో విద్యుత్ వైర్లు తగలడంతో గుడిసె దగ్ధమై సర్వం కోల్పోయిన వేమగిరి చిన్ని కుటుంబాన్ని సానా సతీష్ బాబు ఫౌండేషన్ పరామర్శించింది. ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్ని ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఢిల్లీలో ఉన్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తక్షణ సహాయం అందించాలని సూచించారని తెలిపారు. గ్రామ కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి సహాయం అందించినందుకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకి, ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ కి ధన్యవాదాలు తెలిపారు.

# అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి. సి. పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మండల స్థాయిలో మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పకడ్బందీగా చేపట్టాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సభలు, సమావేశాల కొరకు అనుమతి జారీ చేయడం జరుగుతుందని, సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించినట్లయితే నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని తెలిపారు. సరైన అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫ్లయింగ్ సర్వేయలెన్సు టీం, స్టాటిస్టిక్ సర్వేయలెన్సు టీం, వీడియో సర్వేయలెన్సు టీం లలో ఒక ఇంజనీర్, ఒక పోలీసు శాఖ సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సెస్, రవాణా, శిక్షణ, సామాగ్రి నిర్వహణ, ఖర్చుల పరిశీలన, పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ –పోస్టల్ బ్యాలెట్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్, ఫిర్యాదులు–పరిష్కారాలు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, నివేదికలు, వెబ్ కాస్టింగ్, ఫలితాల పర్యవేక్షణ అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడినందున ఎన్నికల కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, శిక్షణ నోడల్ అధికారి శంకర్ లతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్ల గుర్తింపు పరిశీలన, బ్యాలెట్ పేపర్ జారీ, వేలుపై సిరాచుక్క, ప్రిసైడింగ్ అధికారి డైరీ, బ్యాలెట్ అకౌంట్ నిర్వహణ, చాలెంజ్, టెండర్ ఓట్ల జారీ విధులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల భవిష్యత్‌పై కార్యాచరణ ప్రకటింపు



**హుస్నాబాద్ ,సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హుస్నాబాద్ పట్టణంలోని జికే ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గిరిజన సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఖరారు చేయడం వల్ల గిరిజన సమాజాలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా 2024 కుల గణన ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కొంతమంది కాంగ్రెస్‌కు చెందిన గోండు, ఆదివాసి నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించేందుకు కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. రాష్ట్ర మంత్రివర్గ సభ్యురాలు సీతక్క ఢిల్లీలో ధర్నా చేయడం "సిగ్గు మాలిన చర్య"గా పేర్కొన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి స్పందించకపోవడం ప్రభుత్వ అసలు వైఖరిని బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ఈ నెల 8న హుస్నాబాద్‌లో 10 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బంజారా నాయకులు ప్రకటించారు. ప్రతి తండా నుండి సమాజం తరలి వచ్చి ఏకతను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లావుడియా బిక్షపతి నాయక్, బానోత్ హేమ నాయక్, భూక్య రవి నాయక్, గుగులోతు తిరుపతి, గుగులోతు రాజు నాయక్, ధరావత్ తిరుపతి నాయక్, భూక్య కృష్ణా నాయక్, నునావత్ మోహన్ నాయక్, మాలోతు హరియా నాయక్, బానోత్ అనిల్ నాయక్, లావుడియా రేనా నాయక్, బానోత్ రాములు నాయక్, నాయక్ లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో ఓట్ల దొంగలు గద్దె దిగాలి- కాంగ్రెస్ పార్టీ ఉద్యమం.

***ఓటర్ల జాబితా అవకతవకలపై ఉద్యమం ఉధృతం చేస్తాం.***

***నోబుల్ ఆధ్వర్యంలో సంతకాలు స్వీకరణ .***



**కైకలూరు సెప్టెంబర్ 30 (వార్తా ప్రభ)** కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు మేర వైయస్ షర్మిల నాయకత్వం లో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో 4 మండలాల కార్యకర్తలు అభిమానులతో కలిసి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంతకాల స్వీకరణ ఉద్యమాన్ని స్థానిక తాలూకా సెంటర్ వెంకటరమణ థియేటర్ దగ్గర ప్రారంభించారు. ప్రజలు స్పందిస్తూ సుమారుగా గంట సమయంలో 500 సంతకాలకు పైనే చేశారు. కైకలూరు జాతీయ రహదారి (165) వెంబడి ఉన్న షాపులు వద్దకు వెళ్లి సంతకాలు స్వీకరించారు. అనంతరం బొడ్డు నోబుల్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తూ, ప్రజల ఓటును దోచుకుని మూడోసారి గద్దెనెక్కింది. ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలకు పాల్పడి, లేని ఓట్లను అన్నట్టుగా చూపించి, ఉన్న ఓట్లను తొలగించి, బిజెపి ఓట్ చోరీకి పాల్పడిందని విమర్శించారు. దీనివల్ల నిజమైన వాటర్ తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా వారికి నచ్చిన నాయకులను ఎన్నుకునే అధికారాన్ని కోల్పోతున్నారు. ఓట్ చోరీ జరిగిందన్న విషయాన్ని ప్రజల ద్వారా సంతకాలు స్వీకరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న నరేంద్ర మోడీని గద్దె దింపి. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో చేస్తున్న ఈ ఉద్యమానికి కైకలూరు నియోజకవర్గం తరపున కార్యకర్తలు కృషి చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిని చేయడానికి కార్యకర్తలందరూ కృషి చేస్తున్నారని తెలిపారు. వైయస్ షర్మిల నాయకత్వంలో దేశవ్యాప్తంగా అక్టోబర్ 15వ తేదీ వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తున్న తరుణంలో 2029 లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కట్ట నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈద పద్మారావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ రహమాన్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఇంటూరి ప్రకాష్ రావు, నజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతతో పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగి ప్రజల మదిలో చిరస్థాయిగా ఉంటాడు : యార్లగడ్డ సతీష్





**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 30(వార్తాప్రభ)**ఉద్యోగి తన విధులను సక్రమంగా క్రమశిక్షణతో నిర్వహించినప్పుడు అభిమానులు శాశ్వతంగా ఉంటారని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సోదరుడు యార్లగడ్డ సతీష్ అన్నారు. బాపులపాడు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఏ ఇ గా పనిచేసి పదవీ విరమణ చేసిన దోమ జయరాజు అభినందన సభ మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండల కాంటాక్టర్లు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం హనుమాన్ జంక్షన్ లోని కాకాని కళ్యాణ మంటపం లో బాపులపాడు ఎం పి డి ఓ జోగేశ్వరారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యార్లగడ్డ సతీష్ మాట్లాడుతూ జయరాజు ఉద్యోగిగా తన విధులు సక్రమంగా నిర్వహించి సమాజానికి సేవ చేశారని ప్రశంసించారు. ఈ అభినందన సభలో జయరాజు అభిమానులు, స్నేహితులు, రిటైర్డ్ ఉద్యోగులు, వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయరాజు సేవలను కొనియాడారు. జయరాజు 41 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి 22 సంవత్సరాలు ఒక్క బాపులపాడు లోనే పనిచేసి తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారని అన్నారు. అందరికీ తలలో నాలుకలా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు.ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం నుండి ఆగస్ట్ 15 న మంత్రి కొల్లు రవీంద్ర నుండి అవార్డ్ అందుకున్నారని అన్నారు. పదవీ విరమణలా కాకుండా పెళ్ళిలా జరిగిన ఈ కార్యక్రమంలో జయరాజు దంపతులను అభిమానులు పూల దండలతో శాలువాలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఈ ఈ అక్కినేని వేంకటేశ్వరరావు, డిప్యూటీ ఇఇ టి.శ్రీనివాస్, డిప్యూటీ ఇఇ సురేష్ బాబు, డి ఇ సుధాకర్, డెప్యూటీ ఇ ఇ వరప్రసాద్ , డెప్యూటీ ఇ ఇ గిరిధర్ ,జెడ్ పి టి సి కొమరవల్లి గంగాభవాని,ఎం పి పి యరగొర్ల నగేష్,మాజీ జెడ్ పి టి సి సుంకర సుభాష్ చంద్రబోస్, మండల తెలుగు దేశంపార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు ,వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమా వర ప్రసాద్ ,చింతల వెంకట శివ అప్పారావు, లింగం శ్రీధర్, చాగంటిపాటి ఆంజనేయులు,లక్ష్మణ రావు , రెవరెండ్ ఫాదర్ మైకేల్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బాణసంచా తయారీ కేంద్రాల తనిఖీలు.



**కాకినాడ :సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ రూరల్ సర్కిల్ లో బాణసంచా తయారీ కేంద్రాలను సీఐ డీఎస్. చైతన్య కృష్ణ, ఇంద్రపాలెంపోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎమ్.వీరబాబు తనిఖీలు చేశారు. కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫైర్ క్రాకర్స్ తయారీ షాపులను తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీల సందర్భంగా, క్రాకర్స్ తయారీదారులకు/ యజమానులకు మందుగుండు సామాను తయారు చేసే సమయంలో తప్పనిసరిగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, భద్రతా నియమాలు పాటించాలని తెలియపరిచారు.అదేవిధంగా, ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా ఫైర్ క్రాకర్స్ నిల్వ ఉంచడం గాని, తయారు చేయడం గాని నేరమని, ఇలాంటి చర్యలు తీవ్రమైన ప్రమాదాలకు దారి తీసే అవకాశముందని హెచ్చరించారు.ప్రజలు, వ్యాపారులు అనుమతి లేని ఫైర్ క్రాకర్స్ తయారీ, నిల్వ, విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలు చేయరాదు. అదేవిధంగా, ఇలాంటి అక్రమ చర్యలు గమనించిన పక్షంలో వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది.

# బీసీ కులాల అభివృద్ధికి పాటుపడతా

## నూతన నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు కట్ట గోపి



**మండవల్లి సెప్టెంబర్ 30 (వార్తా ప్రభ)** ఈ రోజు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం మండవల్లి లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గం ఆత్మీయ సమావేశం,రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ గంగునేని వరప్రసాద్ మరియు బీసీ పెద్దలు బి కే యం నాని ,పూల రాజి, కట్టా రాఘవులు తదితరులు కలసి కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం నూతన కమిటీ ని ఎన్నిక చేయడం జరిగింది నియోజకవర్గం అధ్యక్షునిగా కలిదిండి కి చెందిన కట్టా గోపి , ప్రధానకార్యదర్శి బలే చిరంజీవి ని ఎన్నిక చేశారు. పెద్దలు మాట్లాడుతూ బీసీ కులాలు ఐక్యతగా మెలగాలి అని కోరారు. గోపి మరియు చిరంజీవి మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు పదవులు ఇచ్చినందుకు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపి బీసీ కులాల అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ కులాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం



**కోడూరు,సెప్టెంబర్30( వార్తా ప్రభ) :**కోడూరు మండలంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి–మందపాకల లో అద్దంకి నాంచారమ్మ, కోడూరు–నరసింహపురం లో కనకదుర్గమ్మ,కోడూరు గంగానమ్మ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని సుందరంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించారు. చెడుపై విజయాన్ని సాధించినందుకు గుర్తుగా దుర్గాదేవిని కొలుస్తారని, దుర్గమాసు రుడిని సంహరించటంతో ఆమెను దుర్గగా పూజలు అందుకుంటున్నారని, దుర్గ అంటే దుర్గతులు అన్నీ నాశనమవుతాయని నమ్మికతో అమ్మవారిని కొలుస్తారని, సమస్త దేవతా స్వరూపిణిగా దుర్గమ్మకు ప్రాధాన్యతను సంతరించుకుందని అర్చకులు భక్తులకు వివరించారు.ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# నయనానందకరంగా.. . విజయ నర్తనం

**కొండపల్లి ఉత్సవ్ లో భక్తి, సంస్కృతి పారవశ్యం**





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక పవిత్ర సంగమంలో విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ వేదికపై ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచుతున్నాయి. ఈ వేదికపై శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు తొమ్మిదో రోజుకు చేరాయి. మంగళవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. రుద్ర కళాక్షేత్రం, హంస ధ్వని కూచిపూడి నృత్యాలయం వారు వివిధ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. మోషిక వహవ, వినాయక కౌత్వం, నమశ్శివాయతే, పలుకే బంగారమాయెనా, అదిగో అల్లదిగో, ప్రణవంలో పామేశ్వరి, బహలైరే యల్లమ్మ, చెంచులోళ్లు, శ్రీకరము శ్రీదేవి, నవదుర్గ, అఖిలాండేశ్వరి, ఊరూ పల్లెటూరు (ఫోక్), హిమగిరి నందిని, గరుడ గమన పాటలకు చేసిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. కళాకారిణి ఓరుగంటి భవ్యశ్రీ ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఉదయం, సాయంత్రం అమ్మ వారి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, ఇబ్రహీంపట్నం సొసైటీ చైర్పర్సన్ కోయ నెహ్రూ, కూటమి నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భాస్కరావుపేట దేవి శరన్నవరాత్రులు లో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని.

**నీట్ లో 12 ర్యాంకు సాధించిన భానుశ్రీని అభినందించిన ఎమ్మెల్యే**



**కలిదిండి సెప్టెంబర్ 30 (వార్తా ప్రభ)** ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కలిదిండి మండలం భాస్కరరావుపేట గ్రామములో దసరా ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన అమ్మవారిని దుర్గాష్టమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో ఎంబీబీఎస్ అనంతరం పీజీ, నీట్ లో 12వ ర్యాంక్ సాధించిన పాల రాంబాబు కుమార్తె పాల భానుశ్రీ ని శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు, చిట్టూరి రవీంద్ర, నల్లగోపుల చలపతి, ముద్దం భోగేశ్వరరావు, బండి తులసి రావు, మంతెన సుబ్బరాజు ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా లో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

**- తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆస్టిన్ ఆధ్వర్యంలో వేడుకలు**



**వేములవాడ, సెప్టెంబర్ 30 :(వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అమెరికా లోని ఆస్టిన్ లో హిందూ టెంపుల్ కమ్యూనిటీ పార్క్ లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా అత్యంత కోలాహలంగా కన్నుల పండుగగా బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ సాంప్రదాయ పాటలతో మహిళలు, చిన్నారులు, యువతులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఆటపాటలతో డిజె సప్పులతో బ్యాండ్ బాజాలతో ఎంతో హుషారుగా బతకమ్మ పండగ వేడుకలు అంబరాన్నంటాయి. భారతదేశం నుండి వచ్చిన స్థానికుల తల్లిదండ్రులు, బంధువులు కూడా ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ సంబరాల్లో ఆస్టిన్ స్థానికులతో పాటు ఎంతో మంది అతిథులు ఎన్నారైలు నివసిస్తున్న తెలుగు వారందరికీ స్థానికులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తు బతుకమ్మ వైభవాన్ని చాటిచెప్పుతూ తెలంగాణ కల్చరల్ సొసైటీ చరిత్రలో నిలిచిపోవడం జరిగిందని సొసైటీ సభ్యులు అన్నారు. ఇతర సంస్థలు కూడా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి..

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, సెప్టెంబర్ 30 :(వార్తాప్రభ ప్రతినిధి):** జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉండకూడదని అన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, వివిఎస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో పొంగిన అలుగు



**కామారెడ్డి సెప్టెంబర్ 30 :(వార్తాప్రభ ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు జలకలను సంతరించుకుంటున్నాయి. భారీ వర్షాలు కురవడంతో నిజాంసాగర్, పోచారం, కళ్యాణి ప్రాజెక్టులలోకి వరద నీరు చేరుతుంది. ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాలలో పలుచోట్ల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వాగులు ప్రవహించడంతో చెరువులలోనికి కొత్తనీరు చేరుతుంది. పలుచోట్ల వాగులు, మత్తడులు ఉప్పొంగిపోవడంతో పర్యాటకుల తాకిడి పెరుగుతుంది. మత్తడిల వద్ద కొత్త నీటిని ఆస్వాదిస్తున్నారు.

# 'స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వండి'

**కామారెడ్డి సెప్టెంబర్ 30 :(వార్తాప్రభ ప్రతినిధి)** స్థానిక ఎన్నికల్లో ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తాచాటాలని ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో కళాభారతి లో నిర్వహించిన "బహుజన అలయ్ బలయ్"లో పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ సంరక్షనే బహుజనుల పంతమని, అబ్ కీబార్ చార్ సౌ పార్ అన్న బీజేపీ అహంకారాన్ని పాదయాత్ర ద్వారా అడ్డుకున్నమన్నారు.

# సమిష్టి కృషితో 100% సాధిస్తాం!!

**● సంస్థ మనుగడకోసం ఉత్పత్తిపై స్పెషల్ ఫోకస్ ● "ప్రొడక్షన్"తో పాటు కార్మికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ● సారీ..... దసరాకు నో సెలబ్రేషన్స్ ● సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్**

**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**సమిష్టి కృషితో 100% బొగ్గు ఉత్పత్తిని సాధిస్తాం అని సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిఎం కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి సెప్టెంబర్ మాసపు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. సెప్టెంబర్ మాసంలో అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్ గనుల ద్వారా 110% బొగ్గు ఉత్పత్తిని, వార్షిక ఉత్పత్తి 91% సాధించినట్లు తెలిపారు. సంస్థ మనుగడకోసం ఉత్పత్తిపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. "ప్రొడక్షన్"తో పాటు కార్మికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా అతి త్వరలోనే రెండు కొత్త కోర్సులు ప్రారంభం చేస్తున్నట్లు, స్థానిక నిరుద్యోగ యువతకు వోల్వో ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అతి త్వరలోనే ప్రారంభం అవుతుందని తద్వారా కార్మికులకు వారి కుటుంబాలకు వివిధ రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందికరంగా వేడుకలను నిర్వహించవద్దని




సంస్థ నిర్ణయించినట్లు సారీ..... దసరాకు నో సెలబ్రేషన్స్ అని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో యస్ ఓ టు జియం యల్.రమేష్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్ రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఐ.ఈడి యస్ ఇ రాజన్న, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో చల్లగా ఉండాలి

**● కార్పొరేటర్లతో కలిసి దుర్గమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు గాంధీ**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 30 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసి,భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించిన



పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని,అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,శాంతి సౌభాగ్యలతో జీవించాలని పిఏసీ చైర్మన్ గాంధీ ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పరివర్తనకై భక్తి!!

**● ఆధ్యాత్మిక అనుబంధంతో సమాజ సేవ ● జయ దుర్గా దేవి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి ● అమ్మ దయవల్ల రామగుండం ప్రజలకు అండగా నిలుస్తా ● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి**




**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** సామాజిక పరివర్తనకై భక్తి ఎంతో అవసరం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని జవహర్ నగర్ ప్రాంతంలోని జయ దుర్గా దేవి ఆలయంలో దుర్గామాత దీక్షాపరులకు, భక్తులకు, ప్రజలకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతగా వ్యవహరించిన వ్యాళ్ల హరిష్ రెడ్డి భక్తులకు, భవాని దీక్షాపరులకు అన్నదానం చేసి మీడియాతో



మాట్లాడారు. ఆధ్యాత్మిక అనుబంధంతో సమాజ సేవ అలవడుతుంది అని అన్నారు. జయ దుర్గా దేవి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి అని అన్నారు. రామగుండంలోని రాక్షస పాలన సంహారం జరగాలని జయ దుర్గ దేవి ఆశీస్సులు అందుకు తోడవ్వాలని ప్రస్తుత పాలనపై తీవ్ర ఆరోపణలు చేశారు. అమ్మ దయవల్ల రామగుండం ప్రజలకు అండగా నిలుస్తా అని హామీ ఇచ్చారు.

# కార్మికులపై దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి!!

**● ఆయురారోగ్యాలతో జీవించాలి ● నియోజకవర్గం అభివృద్ధికి శక్తిని అందించాలి ● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**కార్మికులపై దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం సింగరేణి ఏరియా వర్క్ షాప్ లోని దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ...... దుర్గాదేవి ఆశీస్సులతో కార్మికులు వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో జీవించాలి అని, నియోజకవర్గం అభివృద్ధికి శక్తిని అందించాలి అని కోరారు. అనంతరం ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి దుర్గాదేవి ప్రసాదాలు అందజేశారు.

# దుర్గామాత కి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 29 (వార్తాప్రభ)** : దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఆయన 128, డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, బహదూర్‌పల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి అర్చనలు చేసి, శక్తి



స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభిం చాలని ఆ కాంక్షించారు. ప్రతి మండపంలో స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనగా, బొంగునూరి కిషోర్ రెడ్డి వారితో కలసి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తి ఇచ్చే పండుగని. అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ సందర్భనలో కావాలి గణేష్, నరసింహ రెడ్డి, ప్రేమ్ కుమార్ ,సాదు యాదవ్, కుమార్ యాదవ్, ప్రుధ్వీ, శ్రీశైలం యాదవ్, గజ్జ జగన్ ముదిరాజ్, మహేష్ కాంగ్రెస్ స్థానిక నాయకులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## సరూర్ నగర్‌లో ఘనంగా 'మన బతుకమ్మ' వేడుకల్లో పాల్గొన్న గడ్డి అన్నారం ఏఎంసీ చైర్మన్.

**- మంత్రులతో కలిసి పాల్గొన్న గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.**







**ఎల్బీనగర్/ వార్త ప్రభ (సెప్టెంబర్ 30):**సరూర్ నగర్ స్టేడియంలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా 'మన బతుకమ్మ' వేడుకలు నిర్వహించారు. 63 అడుగుల మెగా బతుకమ్మ ఏర్పాటు చేసి గిన్నిస్ బుక్ రికార్డు సాధించటం రాష్ట్రానికి గర్వకారణం. మిస్ వరల్డ్ ఓపల్ సుచాత్ చువాంగ్, రన్నరప్స్ బతుకమ్మ ఆడుతూ ఉత్సవాన్ని మరింత ప్రత్యేకతని చ్చారు. కార్యక్రమంలో జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ (సీతక్క), మల్ రెడ్డి, చైర్మన్లు, మేయర్, కార్పొరేటర్లు, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ నేత





**దుండిగల్, సెప్టెంబర్ 30, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి దుర్గ మాత ఆలయంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు దేవి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలను ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ..ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బండ నర్సింహా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణు కుమార్, కుమార్ యాదవ్, సాధు యాదవ్, శ్రవణ్ కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాజులరామారం ఎండమూరి లేఔట్ లో బతుకమ్మ సంబరాలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30, (వార్తాప్రభ) :** గాజులరామరాం డివిజన్ లోని ఎండమూరి లేఔట్ లో బతుకమ్మ ఉత్సవాలు ఎండమూరి లేఔట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం తెలంగాణ సాంప్రదాయం సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ పండుగను మహిళలు బాలికలు కరతాల ధ్వనులతో చిన్నపిల్లల నృత్యాలతో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ నిమజ్జనం చేయడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు చందు, ట్రెజరర్ సుమన్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ శివానంద్, వీరబాబు,రమేష్ ,రాయుడు,అడ్వైసర్ మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, అప్పారావు, పవన్ కుమార్, బాలకృష్ణ, అకెళ్ళ శ్రీనివాస్, నవీన్, వెంకటేష్, విక్రమ్ మరియు మహిళలు శిరీష రెడ్డి, రాధికా,స్వప్న, శ్వేత మాడపాటి, పూర్ణిమ, కళావతి,సంగీత,సరిత,దీప మరియు అధిక సంఖ్యలో మహిళలు, బాలికలు పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు..

# వైభవపేతముగా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు



**గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక జగన్నాధపురంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానములో శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవలల్లో భాగంగా సౌభాగ్యలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెవి గోపాలరావు మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానములో అమ్మవారు శ్రీకనకదుర్గాదేవి అవతారంలో దర్శినమిచ్చారు. ఉత్సవ కమిటి చైర్మన్ పట్టపు చిన్న, కమిటి సభ్యులు, కార్యనిర్వహాణాధికారి కె వి గోపాలరావుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు. గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకర స్వామి వారి దేవస్థానము నందు శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవములలో భాగంగా దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము కమిటి చైర్మన్ నెరుసు బోసు, ఇఓ కందుల వేణుగోపాలరావు, పట్టణ ప్రముఖులు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కాకర్లవీధిలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానములో శ్రీ ధాన్యలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వార్కి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ అంగడాల సతీష్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెవి గోపాలరావు, కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పెద్దవీధి 8వ వార్డులో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వడ్డపోలమాంబ అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 9వ రోజు అమ్మవారిని అమ్మలగన్న అమ్మ శ్రీ కనకదుర్గ దేవి అవతారంగా ప్రజలకు భక్తులకు దర్శనాన్ని కల్పించి విశేష పూజ కార్యక్రమాలు.. అలాగే రాత్రి 8 గంటలకు అమ్మవారికి ఉంఝల్ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవ లో పెద్దఎత్తున భక్తులు అందరు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్వాహకురాలు ధనాల సత్తెమ్మ, ధనాల వెంకట రత్నారావు లక్ష్మి దంపతులు మరియు డాక్టర్ శ్రీను వార్డు ప్రముఖులు కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరు శేఖర్, సయ్యద్ మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీ కనకదుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల 10వ రోజు బుధవారం శ్రీ మహిషాసుర మర్దనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు హరిబాబు, ఈవో గంగు శిరీష తెలియజేశారు. ఉత్సవ వేడుకలను దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు డి మహాలక్ష్మి, కె ప్రభు, ఎం రాముడు, బి శ్రీదేవి, ఏ విజయ కుమారి, బి జయలక్ష్మి పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గౌరీ శంకరపురంలోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవాలయంలో శ్రీ కనక దుర్గాగా భక్తులకు దర్శనమిస్తూ పూజలు అందుకుంటున్న అమ్మవారు.. పిన్నమనేని నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ నాగ దుర్గ దేవి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు అమ్మవారు కనకదుర్గ దేవి గ భక్తులకు దర్శనమిచ్చారు. వలివర్తిపాడు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ నాగ బంగారం అమ్మ వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు అమ్మవారు శ్రీ కనకదుర్గ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

# ఈ తరం బుద్ధుడు బీఆర్ అంబేద్కర్

## –అణగారిన వర్గాల ప్రతినిధిగా సమాజ సేవ !

**గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుడివాడలో పర్యటించి 81 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో దళిత సంఘాలు మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిమాన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పొంగిలేటి జయరాజు, దళిత సంఘాల నాయకులు కంచర్ల సుధాకర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నీలం ప్రభాకర్, బీసీ సంఘాల నాయకులు గులిపల్లి ప్రభాకర్ రావు, ఏపీ ఎన్జీవో సంఘాల నాయకుడు జి. రాజేంద్రప్రసాద్, యువజన సంఘాల నాయకుడు పంతగాని సురేష్ తదితర నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.



**మూడెడ్ల రామారావు జ్ఞాపకార్థం రు. 10వేలు వితరణ.. :** గుడివాడ వెలమ సంక్షేమ సంఘం బీసీ నాయకులు స్వర్గీయ స్వతంత్ర సమరయోధుడు గుడివాడ మాజీ మున్సిపల్ చైర్మన్ మూడెడ్ల రామారావు జ్ఞాపకార్థం అంబేద్కర్ భవన్లో జరిగే స్టడీ సెంటర్ కు పుస్తకాల కొరకు వారి కుటుంబ సభ్యులు అక్షరాలా పదివేల రూపాయలు 10,000 బీసీ సంఘం నాయకులు చేతుల మీదగా అంబేద్కర్ భవన్ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సబ్బాని రంగారావు, వర్రీ శ్రీనివాసరావు, సింగిరెడ్డి గగారీన్, వంగపండు బ్రహ్మాజీ వంగపండు బాబు, మూడెడ్ల వెంకటేశ్వరరావు, మూడెడ్ల శ్రీధర్, వరి రామానాయుడు, యామిలీ రామారావు, సూర్యనారాయణ వీరిశెట్టి వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్ ఆలోచనలే మాకు ప్రేరణ..

## ఘన నివాళ్లు అర్పించిన ఎమ్ఆర్‌పిఎస్ శ్రేణులు



**గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాన్య దండు వీరయ్య మాదిగ ఆదేశాల మేరకు గుడివాడ నియోజకవర్గంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుపెట్టి నేటితో 81 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక కోతి బొమ్మ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈరోజు ఆ మహనీయుడు ఈ గుడివాడలో అడుగుపెట్టి నేటితో 81 ఏళ్లు పూర్తి చేసుకుందని, గుడివాడలోని రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ భవనం స్థానంలో ఉన్న బాలుర వసతి గృహానికి ఆయన విచ్చేసి విద్యా లేనిదే సమాజంలో గుర్తింపు రాదని సమానత్వం అణగారిన వర్గాలకు విద్యా అందించడమే అసలైన సేవ కింద వస్తుందని ఆయన ఆరోజు గుడివాడ ప్రజలకు తెలియజేశారని ఆయన అడుగుజాడల్లో ఈ గుడివాడ ప్రజలు నడవాలని రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని ఎప్పుడైతే ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వాలు పనిచేస్తాయో అప్పుడే రాజ్యాధికారం అన్ని కులాలకు అందుతుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్, గుడివాడ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్లూరి ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ నాయకులు మామిళ్ళ ఎలీషా, ఉప్పలపాటి ఆశీర్వాదం, కొత్త మరియదాసు, వర్ల సుబ్బారావు, దొండపాటి మహేష్, వేసుపోగు సాగర్, ఉప్పలపాటి మోషే, పెద్దపూడి కాంతారావు, అకారపు రాజేష్, కోలవెంటి రవి, వెంకటేశ్వరరావు, రాచపూడి శాంతారావు, వంగెవరపు రవితేజ, ముప్పూరి మరియబాబు బీసీ సంఘ నాయకులు సబ్బాని రంగారావు, వసంతవాడ దుర్గారావు, పంచకర్ల వెంకట్, దేవరపల్లి కోటి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డ్ ఏసి టీడీపీ కార్యాలయ పనులను పర్యవేక్షించిన తిరువూరు నియోజకవర్గ అబ్జర్వర్



**విస్సన్నపేట,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో 15 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న తెలుగుదేశం పార్టీ సెంట్రలైజ్డ్ ఏసి కార్యాలయ నిర్మాణ పనులను తిరువూరు నియోజకవర్గ అబ్జర్వర్ సుకవాసి శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణుబాబు, విస్సన్నపేట సాకార సంఘం అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్,పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, కలగర లక్ష్మీపురం గ్రామ టిడిపి నాయకులు గరిమెళ్ళ భాస్కరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరరావు,తుమ్మలపల్లి చెన్నారావు, వీర రాఘవపురం జివిఆర్, తిరువూరు సీనియర్ నాయకులు గద్దె వెంకన్న, తిరువూరు ఏఎంసి డైరెక్టర్ రాంబాబు, విస్సన్నపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఏ శివ బాజీ, చ%శీ%డుపట్ల గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వడ్లమూడి మాధవరావు, వడ్లమూడి చంటి, కాకర్ల అప్పారావు, మారే మన సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, నరసాపురం సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి,ముత్తం శెట్టి వంశీ, కమతం సురేష్ ఏ మల్లి, తెల్లదేవరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు, ధారావత్ రాంబాబు, రాయల్ రాజా, కలగర సహకార సంఘం అధ్యక్షులు దొడ్డ నరసింహారెడ్డి అలియాస్ అన్న బాబు , కా%శీ%కూరి చెన్నారావు, దళిత నాయకులు టైటాన్స్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం సుధాకర్, మండల ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి బాణావత్ అశోక్, చాంప్ల బ్రదర్స్ రాంబాబు, శ్రీను, చద్రుపట్ల ఎల్టి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలు, తెలుగు యువత నాయకుడు శివ, మొవ్వ పండు బాబు, పాను గళ్ళ వెంకటేశ్వరరావు, వెంకటనారాయణ, మారపోగు పాపారావు, బీసీ నాయకులు దయక వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు..



**గుంటూరు,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్, శ్రీ కృష్ణ అకాడమీ మరియు శ్రీ కనకదుర్గ భవాని ఫ్రెండ్ సర్కిల్, నాయుడుపేట, గుంటూరు వారి ఆధ్వర్యంలో ద్వితీయ(2 వ) శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. అమ్మవారి అలంకరణలో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతి దేవి అమ్మవారు గా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ దసరా అనేది దుర్గామాత శక్తి రూపాలను ఆరాధించే ఒక హిందూ పండుగ, ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. ఈ పండుగ అశ్వయుజ మాసంలో తొమ్మిది రోజుల నవరాత్రులు మరియు పదవ రోజున వచ్చే విజయదశమితో కలుపుకొని మొత్తం పది రోజులు జరుపుకుంటారు. ఈ సంవత్సరం 2025 పంచమి తిథి రెండు రోజులు రావడం వలన దసరా పండుగను 11 రోజులు జరుపుకుంటున్నాం అన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామినేషన్ ప్యాడ్స్, నోట్ బుక్స్ మరియు పెన్సిల్ కిడ్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు కోలాటం మరియు నృత్య ప్రదర్శనతో అలరించారు. ట్రస్టు సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళా రంగాలలో ప్రతిభ కనపరచాలని, విద్యారంగంలో రాణించాలని, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కోటి రెడ్డి, కోటేశ్వరరావు, శివాజీ, తోట రవి, మధు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓదూరులో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

## -ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** రామచంద్రపురం మండలం ఓదూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోపాల స్వామి, శ్రీ సోమేశ్వరస్వామి, సీతారామ స్వామి వారి ఆలయంలో మంగళవారం దుర్గాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీసోమేశ్వరస్వామి వారి ఆలయంలో లక్ష బిల్వార్చన, గోపాలస్వామి వారి ఆలయంలో లక్ష తులసి పూజ లు దొంతుకుర్తి ఈశ్వరశర్మ,ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు యజ్ఞాకత్వంలో ఏక కాలంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుబాష్ స్వామివార్లను ధర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ముందుగా మంత్రి సుభాష్ కు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. మంత్రి సుభాష్ తో పాటు ఆలయ అర్చకులు చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, చక్రవర్తుల శ్రీనివాస చక్రవర్తి, వేలూరి సూర్య ప్రకాశరావు, కూటమి నాయకులు కొండేపూడి సత్తిబాబు, సలాది కృష్ణ, కొండేపూడి సురేష్, మాజీ సర్పంచ్ కొండేపూడి జానకిరామయ్య, వింజమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వరద ముంపు గ్రామం ఎడ్లంకలో పర్యటించిన జాయింట్ కలెక్టర్



**అవనిగడ్డ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** కోతకు గురవుతున్న వరద ముంపు గ్రామమైన ఎడ్లంకలో కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఆర్డీవో, కె స్వాతి, మంగళవారం పర్యటించారు, కోతకు గురవుతున్న ప్రాంతం, కొట్టుకుపోయిన నివాసాలను పరిశీలించారు అనంతరం నదిలో ఇల్లు కొట్టుకుపోయిన వారికతో మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేస్తామని గ్రామంలోనే స్థలాలు ఇస్తామని చెప్పాడంతో. గ్రామస్తులు నిరాకరించినట్లు సమాచారం. నది ప్రవాహం తీవ్రంగా ఉందని గ్రామం పూర్తిగా కనుమరుగవుతుందని గ్రామంలో నివాసాలు ఇచ్చిన ఉపయోగం ఉండదని గ్రామస్తులు తెలిపినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం గ్రామస్తులు అందరికీ అండగా ఉంటుందని పూర్తిస్థాయిలో గ్రామానికి రక్షణ కల్పిస్తుందని అప్పటివరకు నివాసాలు కోల్పోయిన వారికి తాత్కాలికంగా గ్రామంలోని రిహాబిడేషన్ కింద వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. పరిస్థితులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని జెసి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రవితేజ, అవనిగడ్డ తాసిల్దార్ కే నాగేశ్వరరావు, పలువురు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల కార్యక్రమంలో భక్తుల పూజలు



**విసన్నపేట,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రెల గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ పుట్రెలమారెమ్మ తల్లి అమ్మవారు ఆశ్వీయుజ శుద్ధ అష్టమి( దుర్గాష్టమి ) సందర్భంగా శ్రీ అమ్మవారి దివ్య అలంకారం దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు అని ఆలయ పూజారి తెలియజేశారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# బాణసంచా తయారీ కేంద్రాల తనిఖీలు



**కాకినాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ సర్కిల్ లో బాణసంచా తయారీ కేంద్రాలను సీఐ డీఎస్. చైతన్య కృష్ణ, ఇంద్రపాలెంపోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎమ్.వీరబాబు తనిఖీలు చేశారు. కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫైర్ క్రాకర్స్ తయారీ షాపులను తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీల సందర్భంగా, క్రాకర్స్ తయారీదారులకు/యజమానులకు మందుగుండు సామాను తయారు చేసే సమయంలో తప్పనిసరిగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, భద్రతా నియమాలు పాటించాలని తెలియపరిచారు.అదేవిధంగా, ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా ఫైర్ క్రాకర్స్ నిల్వ ఉంచడం గాని, తయారు చేయడం గాని నేరమని, ఇలాంటి చర్యలు తీవ్రమైన ప్రమాదాలకు దారి తీసే అవకాశముందని హెచ్చరించారు.ప్రజలు, వ్యాపారులు అనుమతి లేని ఫైర్ క్రాకర్స్ తయారీ, నిల్వ, విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలు చేయరాదు. అదేవిధంగా, ఇలాంటి అక్రమ చర్యలు గమనించిన పక్షంలో వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది.

# షర్మిల కామెంట్స్ పై కాంగ్రెస్ నేతలు బహిరంగ క్షమాపణ చెప్పాలి


## -బిజెపి మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ

**గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని దళితవాడలలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మిస్తున్న హిందూ దేవాలయాల నిర్మాణాలపై సీ.ఎం. చంద్రబాబు నాయుడు పై పిసిసి అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యలను యావత్ హైందవ ధర్మం ఖండిస్తుందని అలాంటి వ్యాఖ్యలను క్షమించరాదని బిజెపి మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) ఖండించారు. హిందూ ధర్మంపై మీకున్న అక్కసం వెలిబుచ్చారని.. కాంగ్రెస్ పార్టీ విధానం ఇదేనా అని ప్రశ్నించారు. దీనిపై ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఈ దేశ ప్రజలకు ఎవరిని ఇవ్వాలని అలా ఏమైనా పక్షంలో కాంగ్రెస్ పార్టీని ఈసారి దేశవ్యాప్తంగా కూకటివేళ్లతో ఎగిలించి వేయడం ఖాయమని అన్నారు. హిందూ ధర్మం భారతదేశానికి ప్రతిరూపమని ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మాన్ని చూసి ఆచరిస్తున్నారని అలాంటి ధర్మాన్ని కాపాడేది దేవాలయాలు లేని ఎస్సీ కాలనీలో టీటీడీ నిర్మిస్తున్న దేవాలయాల వలన మీకు వచ్చే నొప్పి ఏంటని మండిపడ్డారు. వేదాలు ఉపనిషత్తులు హిందూ ధర్మం నుంచే వచ్చేయని దీని పుట్టుక అంతులేనిదని ఆ తర్వాతనే ఇతర మతాలు వచ్చిన సంగతి నీకు తెలీదా అని ఎద్దేవా చేశారు. ఇకమీదట దేవాలయాల పట్ల హిందూ ధర్మం పట్ల ఎవరు నోరు పారేసుకున్న ఈ దేశం క్షమించదని అన్నారు.

# చదువు నిమిత్తం మానవత శాఖ 5వేలు వితరణ



**కలిదిండి,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** కలిదిండి మార్కెట్ యార్డ్ నందు మానవత కలిదిండి శాఖ యొక్క నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో చిరంజీవి అనిమశెట్టి రాజేశ్వరి కి పై చదువు నిమిత్తము మానవత కలిదిండి శాఖ వారు రు॥ 4000/- మరియు మద్దూరి రామలింగేశ్వర శాస్త్రి రు॥ 1000/- లు మొత్తం రు॥ 5000/- రూపాయలు చిరంజీవికి అందజేయడం జరిగింది. ఈ సమావేశమునకు చైర్మన్ వివేకానంద, గౌరవ డైరెక్టర్ మారుబోయిన రత్నారావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ గోదావరి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు తదితరులు ఈ సమావేశమునకు హాజరైనారు



గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్డు లోవేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఐదంతస్తుల రాజగోపురం పనులు పునః ప్రారంభం జరిగి ఉన్నందున సదరు రాజగోపురం నిర్మాణం నిమిత్తం గుడివాడ పట్టణ వాస్తవ్యులు వాసన ఎస్ ఎన్ బి ఎస్ శంకర్రావు రు॥ 10116/- విరాళముగా ఇచ్చి ఉన్నారు అని కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావు ఒక ప్రకటన లో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :



గుడివాడ –బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం శివన్నవరాత్రులవేల ఈరోజు కనకదుర్గాదేవి అవతారమునందు ఆంధ్రప్రదేశ్ ఆక్వా డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు అమ్మవారిని దర్శించుకున్నారు. వారితోపాటు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ. కె.వి. గోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు చిన్న లు వారికి శాలువా కప్పి సత్కరించారు.

–గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :

